బాధిత కుటుంబాలకు ఆల పరామర్శ

అన్నాసాగర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, ఆగస్టు 28: మండలంలోని కప్పెటలో మంగళవారం రాత్రి బోయ మణెమ్మ, అన్నాసాగర్‌లో మైను మృతి చెందాడు. ఈ రెండు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పార్థివదేహాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ నరేశ్‌గౌడ్, మాజీ కోఆప్షన్ ఖాజా, షాకీర్ పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

క్రీడాప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- **మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

మక్తల్, ఆగస్టు 28 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మక్తల్ ద్రోణాచార్య స్పోర్ట్స్ కల్చరర్ అకాడమీ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి క్రీడల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. బీకేఆర్‌ఫౌండేషన్ బాలకృష్ణారెడ్డి క్రీడలకు కావల్సిన సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మీరెడ్డి , మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం అనిల్ గౌడ్ ఉన్నారు

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

పాఠశాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

- **అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్**

నవాబ్‌పేట, ఆగస్టు 28: గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు(స్థానిక సంస్థలు) కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. మండలంలోని సిద్దోటంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో తిరిగి పారిశుధ్యం పనులు, గతంలో నిర్మించిన వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్లను తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీని పరిశీలించా రు. విద్యాభ్యాసం, భోజనంపై ఆరాతీశారు. అనంతరం జీపీకార్యాలయంలో రికార్డులను తనిఖీచే సి, కార్యదర్శి మహేందర్‌రెడ్డి పనితీరును మెచ్చుకున్నారు. అధికారులంతా లక్ష్యాన్ని పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరామ్ నాయక్, ఎంపీవో భద్రునాయక్ ఉన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- **డీఎస్పీ వెంకటేశ్వర్లు**

జడ్చర్ల, ఆగస్టు 28: ప్రశాంత వాతావరణంలో వినాయక చవితిని ఉత్సవాలను జరుపుకోవాలని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని శాంతిభద్రతల నేపథ్యంలో ఉత్సవ కమిటీ, మతపెద్దలు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులతో పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో సీఐఆదిరెడ్డి, ఎస్సైలు ఉన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 28: గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ గాంధీనాయక్ సూచించారు. గణేశ్ ఉత్సవాల నిర్వహణపై లక్ష్మీనగర్ కాలనీలోని ఫంక్షన్ హాల్‌లో శాంతి సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమావేశంలో అర్బన్ తాసీల్దార్ రూన్సీరాం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గండీడ్‌లో..

గండీడ్, ఆగస్టు 28: గణేశ్ మండపాలకు అనుమతులు తప్పనిసరి పొందాలని ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని సల్కర్‌పేట్ లో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీజేలకు అనుమతి లేదన్నారు.

మూసాపేటలో

మూసాపేట, ఆగస్టు 28: మండలంలోని ఆయాగ్రామాల్లో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠ చేసే మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, ఆగస్టు 28: పండుగలను శాంతియుతంగాజరుపుకోవాలని సీఐ రామకృష్ణ కోరారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శాంతిసమావేశాన్ని నిర్వహించారు. వినాయకచవితిని ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING
UGC Autonomous Institution, Accredited by NAAC, Affiliated to JNTUH, Approved by : AICTE & Govt. of Telangana) Mahabubnagar-509001
TGEAPCET-2024 B.Tech I YEAR SPOT ADMISSIONS on 31.08.2024 in AIM, CSD, ECE, EEE, CIV, MEC
Interested candidates can attend the spot admissions at this Institution with all original certificates. Admissions will be made as per the guidelines of theConvener, **TGEAPCET-2024.**
For Further details contact : 8886680025
Date:28-08-2024 **PRINCIPAL**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MOHAMMED JAHANGIR,** R/o H.No.5-7-30/28, Old Palamoor Mahabubnagar Town & Dist., MY old name is **MOHAMMED JAHAAGEER.** I have changed my name as **MOHAMMED JAHANGIR.**

CHANGE OF NAME
I, **VAVILLA YADESHWAR REDDY,** R/o H.No.14-3-81/2/A/1, Balaji Nagar, Near JPNES Collage, Mahabubnagar Town & Dist., MY old name is **VAVELLA YADEHWAR REDDY.** I have Changed my name as **VAVILLA YADESHWAR REDDY.**

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్

- **కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఆగస్టు 28: నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్ ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం మహబూబ్‌నగర్, భూత్పూర్ మున్సిపాలిటీల పరిధిలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించారు. రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారుల బృందంతో క్షేత్ర స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. తప్పిదాలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ నోడల్ అధికారి, ప్రత్యేక కలెక్టర్ ముకుందరెడ్డి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. అప్పన్నపల్లి తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డితో కలిసి టీపీవో, టీపీఎస్, ఆర్ఐ, ఎంఆర్ఎఐ, ఇరిగేషన్ ఏఈ సంబంధిత అధికారులతో వివరాలు సేకరించారు.

ఎల్ఆర్ఎస్‌ను చట్టపరంగా చేయాలి

భూత్పూర్, ఆగస్టు 28: ఎల్ఆర్ఎస్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ చట్టపరంగా చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం మున్సిపాలిటీలోని కేజీబీవీ పాఠశాల వెనకున్న పొలాన్ని పరిశీలించారు. ఇందుకు సంబంధించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విధంగా ఎల్ఆర్ఎస్ చేయకూడదని తెలిపారు. ఈ విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే సంబంధిత ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, తాసీల్దార్ రాజు, కమిషనర్ సురేందర్‌రెడ్డి, ఆర్ఐ వెంకటేశ్, ఏఈ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

కేజీబీవీని తనిఖీ చేసిన కలెక్టర్

స్థానిక కేజీబీవీని కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో కలెక్టర్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నభోజనం,మరుగుదొడ్లు, పరిసరాలు, కొత్తగా నిర్మిస్తున్న పనులను పరిశీలించారు. వసతులు ఏ విధంగా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాజు, ఎస్‌వోప్రశాంతి పాల్గొన్నారు.

రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 28: రుణమాఫీ పొందిన రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలని కలెక్టర్ విజయేందిర బోయి బ్యాంకర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడారు. మహిళా శక్తి పథకం కింద లబ్ధిదారులకు వీలైనంత త్వరగా రుణాలు అందించాలన్నారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి పథకాల కింద నమోదయ్యేవారి సంఖ్య పెంచేందుకు కృషిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్, పీఎంఈజీపీ కింద పెండింగ్ రుణాలతోపాటు బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే అన్ని పథకాల లబ్ధిదారులకు జాప్యం లేకుండా రుణాలు ఇవ్వాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎల్‌డీఎం కల్వభాస్కర్, డీఆర్‌డీఏ నర్సింహులు, ఆర్బీఐ ఏజీఎం దేవజీత్‌బారు, నాబార్డు డీడీఎం షణ్ముఖచారి, ఐవోబీ రీజినల్ మేనేజర్ చంద్రబోస్, ఏజీఎం బాల సుబ్రహ్మణ్యం, ఏపీజీవీబీ గోపాల్‌రెడ్డి, యూబీఐ మురళీకృష్ణ, వివిధ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యం చేయొద్దు

మద్దూర్ దవాఖానలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

- **నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్**
- **మద్దూరు ప్రభుత్వ దవాఖాన తనిఖీ**

మద్దూర్ (కొత్తపల్లి)ఆగస్టు 28: ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో వైద్యసిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. విధులు నిర్వహించే డాక్టర్లు, స్టాఫ్‌నర్సులు, ఏఎన్ఎమ్‌లు, ఎంతమంది ఉన్నారని, వారు ఎన్నిరోజులు ఏఏ సమయాల్లో విధులు నిర్వహిస్తారని వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. దవాఖానకు వచ్చిన మంగమ్మ అనే మహిళ మందులు ఇక్కడ ఇవ్వకుండా బయటకి రాస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన కలెక్టర్ మందుల కొరత లేకుండా ముందుగానే ఉన్నతాధికారులకు ఇండెట్ పంపించాలని సిబ్బందికి సూచించారు. దవాఖానకు తల్లిసాయంతో వచ్చిన దివ్యాంగుడు వరుణ్‌తో కలెక్టర్ ఏం చదువుతున్నావని అడగగా.. వరుణ్ తల్లి నర్సరీ అని చెప్పడంతో కలెక్టర్ ఆశ్చర్యానికిలోనై వయస్సు పెద్దగా ఉన్నట్లు ఉందని అడగగా.. ఇప్పుడు నర్సరీ చదవడం ఎందని తల్లిని ప్రశ్నించగా.. వైకల్యం కారణంగా తన కొడుకును బడికి పంపించడం కుదరలేదని తెలిపింది. కాలిగాయంతో జ్వరంబారిన పడిన వరుణ్‌ని పరీక్షించి మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. చివరగా కలెక్టర్‌ను కలిసిన కొంత మంది యువకులు మద్దూర్‌లో ఎస్సీ గురుకులలో చాలా సమస్యలు ఉన్నాయన్నారు. మద్దూర్ బాలికల పాఠశాలలో సమస్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే ఉపాధిహామీ కార్యాలయంలో ఉదయం 11గంటలు దాటిన కూర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయని మరోయువకుడు తన సెల్‌ఫోన్‌లో తీసిన చిత్రాలతో కలెక్టరకు ఫిర్యాదు చేశాడు. పైనా ఫిర్యాదులన్నింటిపై కలెక్టర్ సానుకులంగా స్పందిస్తూ సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు.

జ్వరపీడితుల వివరాలు నమోదు చేయాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 28: దవాఖానలకు వచ్చే అనుమానిత జ్వరపీడితుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని ప్రైవేటు దవాఖానల మెడికల్ డైరెక్టర్లు, వైద్యులతో సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దవాఖానకు వచ్చిన జ్వరపీడితుల రక్తనమూనాలు, వ్యక్తికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సంబంధిత ప్రోగ్రాం అధికారికి అందించాలన్నారు. డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వచ్చే కమ్యూనికేబుల్ డిసీజెస్, దోమకాటుతో వచ్చే అనుమానిత జ్వరపీడితుల వివరాల సమాచారాన్ని తెలియజేయాలన్నారు.

చిల్డ్రన్ దవాఖాన తనిఖీ

పట్టణంలోని ప్రభుత్వ చిన్నపిల్లల దవాఖానను బుధవారం కలెక్టర్ సిక్తాపట్నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల వార్డు, తల్లులు, మందుల నిల్వ, ఆలన, ఆదరణ, సేవా గదులను పరిశీలించారు. చిన్నపిల్లల వార్డులో ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు చికిత్సలు తీసుకుంటున్న పరిస్థితి ఎందుకు ఉందని ఇన్‌చార్జి సూపరింటెండెంట్ మల్లికార్జున్‌ను ప్రశ్నించగా.. దవాఖానలోని ఓ వార్డును డీఆర్డీఏ అధికారులు క్యాంటీన్ కోసం తీసుకోవడంతో మంచాల కొరత ఏర్పడిందని కలెక్టర్‌కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ఆ గదిని తిరిగి తీసుకొని అవసరమైన మంచాలను ఏర్పాటు చేసి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చికిత్స పొందుతున్న చిన్నారులకు మందులు ఇవ్వడం లేదని, తాము డబ్బులు పెట్టి బయట కొనుగోలు చేస్తున్నామని పలువురు కలెక్టర్‌దృష్టికి తెచ్చారు. ఏఏ మందులు అవసరమో తనకు నివేదిక పంపించాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌కు తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. అనంతరం మున్సిపల్ మార్కెట్ యార్డుకు సంబంధించి ఖాళీగా ఉన్న స్థలాన్ని పరిశీలించి ఆ స్థలంలో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు పరిశీలించాలని అడిషనల్ డీఆర్డీ వో అంజయ్యకు సూచించారు.

ఊట్కూర్‌లో పట్టపగలు చోరీ..

- **నాలుగున్నర తులాల బంగారం, 27 తులాల వెండి, రూ.లక్ష నగదు అపహరణ**

ఊట్కూర్, ఆగస్టు 28 : మండల కేంద్రంలోని ఓ ఇంట్లో పట్టపగలు చోరీకి పాల్పడిన ఘటన చోటు చేసుకున్నది. బాధిత కుటుంబ సభ్యులు, ఎస్సైకథనం మేరకు.. స్థానిక మోట్కూర్‌వీధిలో నివాసం ఉంటున్న మోట్కూర్ చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు శుభకార్యానికి వెళ్లడంతో బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇంటికి తాళం వేసి బైక్‌పై పొలానికి వెళ్లాడు. 2 గంటల తర్వాత ఇంటికి చేరుకోగా మెయిన్‌డోర్‌కు వేసిన తాళాన్ని దుండగులు ధ్వంసం చేసి చోరీకి పాల్పడినట్లు గుర్తించాడు. మెయిన్‌డోర్ నుంచి ఇంట్లోకి వెళ్లిన దొంగలు పక్కనే ఉంచిన తాళం చెవులతో బీరువాను తెరిచి సుమారు నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు, 27తులాల వెండి వస్తువులు, రూ. 1లక్ష నగదును దోచుకెళ్లినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణంరాజు, క్లూస్ టీం సిబ్బంది చోరీకి గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఒప్పంద లెక్చరర్ల దరఖాస్తుల ఆహ్వానం

మక్తల్, ఆగస్టు 28 : మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒప్పంద లెక్చరర్ల పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నారాయణగౌడ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గానూవిద్యార్థులకు బోధించేందుకు తెలుగు, ఇంగ్లీష్, ఎకనామిక్స్, కామర్స్, బాటనీ, కెమిస్ట్రీ, మ్యాథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్‌సైన్స్ విభాగాల్లో అర్హతకలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 30వ తేదీ వరకు ఆయా సబ్జెక్టులలో అభ్యర్థులు దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు. పరిశీలన అనంతరం అభ్యర్థులకు మౌఖిక పరీక్షల నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామన్నారు.

నెలాఖరు నాటికి బేస్‌లైన్ పరీక్షలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 28: ఈనెల 31వ తేదీలోగా అన్ని పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ బేస్‌లైన్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల వారీగా ఫలితాలు నమోదు చేయాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ సూచించారు. బుధవారం వీరన్నపేటలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. హెచ్ఎం అందుబాటులో లేకపోవడంతో కాంప్లెక్స్‌హెచ్ఎం, ఎంఈవోకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

భోజనంలో నాణ్యత లోపించొద్దు

మహ్మదాబాద్, ఆగస్టు 28: వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లోపించరాదని గండీడ్ తాసీల్దార్ నాగలక్ష్మి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఎస్సీవసతి గృహాన్ని సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్ శ్రీనివాస్‌కు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక, మిషన్ భగీరథ ఏఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికిన నాయకులు

జడ్చర్ల, ఆగస్టు 28: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ, సీబీఐ అక్రమ కేసులో ఎమ్మెల్సీ కవితకు బేయిలు రావడంతో బుధవారం హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి శంషాబాద్ విమానాశ్రయం వద్ద జడ్చర్ల బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, ముడా డైరక్టర్ ఇంతియాజ్‌ఖాన్, నాగిరెడ్డి, పాండు, శివ తదితరులు ఉన్నారు.

మూసాపేటలో..

మూసాపేట, ఆగస్టు 28: అలాగే మూసాపేట మాజీ జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, బీఆర్ఎస్ మండల యూత్ చంద్రశేఖర్, రవీందర్‌గౌడ్, రాజు, రవి, యాసిన్ పాషా తదితరులు శంషాబాద్ ఏయిర్‌పోర్టులో స్వాగతం పలికారు.

కవితకు స్వాగతం పలుకుతున్న జడ్చర్ల బీఆర్ఎస్ నాయకులు

కవితకు స్వాగతం పలికేందుకు వెళ్లిన మూసాపేట నాయకులు

కవిత విడుదలపై హర్షం

బాలానగర్, ఆగస్టు 28: ఢిల్లీ మద్యం కేసులో తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవిత విడుదలైన నేపథ్యంలో బీఆర్ఎస్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస రావు, మాజీ వైస్‌ఎంపీపీ వెంకటాచారి, చెన్నారెడ్డి, గోపీనాయక్ తదితరులు మాట్లాడుతూ.. కుట్రలు.. కుతంత్రాలతో అరెస్టైన కవిత విషయంలో నిజం గెలిచిందన్నారు. ఎమ్మెల్సీ కవిత విడుదల కేంద్రానికి చెంపపెట్టని అన్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

నారాయణపేట, ఆగస్టు 28: రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని ఏఐపీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాము, జిల్లా అధ్యక్షుడు భగవంతు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, (సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్) డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో డీఏవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం డీఏవో జాన్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి, కృష్ణ, సహాయ కార్యదర్శి నర్సింహులు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

డీఏవోకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

దామరగిద్ద, ఆగస్టు 28: రేషన్‌కార్డు ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని రైతు కూలీ సంఘం మండలాధ్యక్షుడు తాయప్ప ఆధ్వర్యంలో ఏవో హరితకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలప్పుడు గొప్పగా చెప్పి ఓట్లు వేయించుకుని రూ.2లక్షల రుణమాఫీ వేయడానికి పనికిరాని ఆంక్షలు పెట్టి రైతుల ఖాతాల్లో మాఫీ డబ్బులు వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మధు, పీడీఎస్‌యూ నాయకులు మహేశ్, బాలరాజు, అజయ్, కవి, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీకి దరఖాస్తుల స్వీకరణ

మరికల్, ఆగస్టు 28: తెలంగాణ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ జాబితాలో పేర్లు లేని రైతులు బుధవారం మరికల్, పెద్దచింతకుంట రైతు వేదికల దగ్గర ఏఈవోలకు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఈవో పరశురాం మట్లాడుతూ.. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ప్రత్యేకయాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

ధన్వాడ, ఆగస్టు 28: రుణమాఫీ జాబితాలో పేర్లు రాని రైతుల నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. రైతుల వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు ఏఈవో సైమన్ తెలిపారు. బుధవారం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.

విగ్రహావిష్కరణ ఆహ్వానపత్రిక అందజేత

ఆహ్వాన పత్రికను చిట్టెంకు అందజేస్తున్న సభ్యులు

మక్తల్, ఆగస్టు 28 : బసవేశ్వర అశ్వారూడా విగ్రహావిష్కరణ ఆహ్వానపత్రికను వీరశైవ లింగాయత్ పరిషత్ సభ్యులు బుధవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి ఆయన నివాస గృహంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో వార్డు దండు క్రాస్‌రోడ్ వద్ద ఏర్పాటు చేసిన బసవేశ్వర విగ్రహావిష్కరణ ఈనెల 30వ తేదీన జరుగతుందన్నారు.

వైభవంగా ప్రతిష్ఠాపన వేడుకలు

పూజల్లో పాల్గొన్న చిట్టెం అభిజయ్‌రెడ్డి

నారాయణపేట టౌన్, ఆగస్టు 28: పట్టణంలోని బాహర్‌పేటలో ఉన్న తిరుమల గుట్ట వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం బొడ్రాయి, వినాయక, నవగ్రహ విగ్రహాలు, వెంకటేశ్వరస్వామి పాదుకలు, ద్వారపాలకుల విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. టీపీసీసీ సభ్యులు చిట్టెం అభిజయ్‌రెడ్డి ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమం